LVPEI

So that all may see

L V Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

## ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో బాలల నేత్ర సంరక్షణా వారం

*'పిల్లల మెరుగైన కంటి ఆరోగ్యానికి తక్కువ స్క్రీన్ సమయం, ఎక్కువ ఆరుబయటి కార్యక్రమాలు'*

**హైదరాబాద్, నవంబర్ 9, 2018**: ఈ సంవత్సర బాలల నేత్ర సంరక్షణా వారం ఇతివృత్తం **'పిల్లల మెరుగైన కంటి ఆరోగ్యానికి తక్కువ స్క్రీన్ సమయం, ఎక్కువ ఆరుబయటి కార్యక్రమాలు'. బాలల నేత్ర సంరక్షణా వారం (నవంబర్ 11-16)**లో భాగంగా ఎల్వీపిఇఐ బాలల కంటి ఆరోగ్యంపై అవగాహనను పెంచడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నది.

పిల్లలలో పెరుగుతున్న దగ్గర దృష్టి (మయోపియా) స్థాయిలపట్ల నిపుణులు ఆందోళన చెందుతున్నారు, ఇది సహజమైన కాంతి లేకపోవడంవలన ప్రబలుతున్నదని వారు అభిప్రాయపడుతున్నారు. పిల్లలు గంటల సమయం తమ స్క్రీన్లపై వెచ్చిస్తున్నకొద్దీ, వారి దృష్టి అభివృద్ధికి జరిగే హానిపట్ల ఆందోళన పెరుగుతున్నది. "గత కొద్ది దశాబ్దాలలో మయోపియా ప్రాబల్యంలో పెరుగుదల, తరువాతి జీవితంలో దృష్టికి హానికలిగించే కంటివ్యాధులతో సంబంధం కలిగి ఉండటంతో మయోపియా ఒక ముఖ్యమైన ప్రపంచ ఆరోగ్య సమస్య అయింది. 2050 సంవత్సరానికి ప్రపంచ జనాభా అంతటిలో దాదాపు సగంమంది (5బిలియన్లు) మయోపియావలన ప్రభావితమవుతారు," అన్నారు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ చైల్డ్ సైట్ ఇన్స్టిట్యూట్ అధిపతి డా రమేష్ కెకున్నయ.**

పిల్లల కంటి ఆరోగ్యంపట్ల ప్రజలను సచేతనులను చేయడానికి ఎల్వీపిఇఐ ఆదివారం నవంబర్ 11వ తేదీన **'బాలల నేత్ర సంరక్షణా వారం నడక'**ను నిర్వహిస్తున్నది. **ఎల్వీపిఇఐ 'అంబాసిడర్ ఫర్ ది చిల్డ్రన్స్ ఐ కేర్ వీక్ 2018' మాహి గిల్** అవగాహనా నడకలో పాల్గొంటారు.

స్మార్ట్ ఫోన్లను నిరంతరంగా ఉపయోగించడంకూడా పిల్లలలో కంటి అలసట మరియు కంటి సంబంధిత సమస్యలకు కారణమవుతుంది. ఎలక్ట్రానిక్ డిస్ప్లే పరికరం మితిమించిన వాడకం తలనొప్పి, కంటి అలసట, శారీరిక అసౌకర్యం మరియు చికాకువంటి లక్షణాలకు దారితీయవచ్చు. చాలామంది కంప్యూటర్ వాడకందార్లు డిజిటల్ కంటి అలసటతో బాధపడతారు. ఈ డిజిటల్ కంటి అలసట విషయానికి వస్తే పిల్లలు పెద్దవారినుంచి వేరేమీ కాదు. వారుకూడా పొడిబారిన కన్ను, కంటి అలసట, తలనొప్పులు మరియు మసకబారిన చూపుబారిన పడతారు.

స్క్రీన్లమీద సుదీర్ఘంగా పనిచేసేటప్పుడు సరిపడినంత రెప్పలార్పడం చెయ్యాలని డాక్టర్లు సూచిస్తారు. పరికరాన్ని కళ్ళకు దగ్గరగా పెట్టుకోకండి. పిల్లలు ఇంటిలోపల తక్కువ సమయం, ఆరుబయట ఎక్కువ సమయం గడపాలి. కారట్లు, పాలకూర, గుమ్మడికాయలు మరియు ఆకుకూరలవంటి కెరోటెనోయిడ్స్ పుష్కలంగా ఉన్న ఆరోగ్యవంతమైన పోషకాహారం మరియు తగినంత నిద్ర సంపూర్ణ ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లలు మరియు కిశోరుల ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకారి. క్రమబద్ధమైన కంటి పరీక్ష గట్టిగా సిఫార్సు చేయబడింది.

ప్రత్యేక అవసరాలున్న పిల్లలలో కంటి సమస్యలకొరకు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని దృష్టి పునరావాస బృందం ఒక ప్రత్యేక క్లినిక్ ప్రారంభించింది. "పెరినేటల్ మరియు నియోనేటల్ సంరక్షణ సంబంధిత వైద్య సాంకేతికతలలో మెరుగుదలవలన ప్రీమెచ్యూర్ పిల్లలు మరియు మానసిక సమస్యలున్న వారి జీవితకాలం పెరిగి, ఇటీవలికాలంలో ప్రత్యేకావసరాలున్న పిల్లల సంఖ్య పెరుగుతున్నది. ఇందుకై ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని దృష్టి పునరావాస బృందం ఈ వ్యక్తులకు ఒక ప్రత్యేక క్లినిక్ ప్రారంభించింది," అన్నారు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ అధిపతి డా బ్యూలా క్రిస్టీ.**

ఈ ప్రత్యేక ప్రారంభసోపానానికి  మిషన్ ఫర్ విజన్ సహకారంతో రెన్యూసిస్ ఇండియా ప్రై లి ఆర్థిక మద్దతునిచ్చింది. **ప్రత్యేక అవసరాల విజన్ క్లినిక్ నవంబర్ 14వ తేదీన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో రెన్యూసిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అవినాష్ హీరనందాని మరియు ఎల్విపిఇఐ స్థాపక అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావులచే అధికారికంగా ప్రారంభించబడుతుంది.** ప్రత్యేకావసరాలున్న పిల్లలతోపాటు పెద్దలకు ప్రత్యేక అంచనా పరికరాలతో సరైన కళ్ళద్దాల ప్రిస్క్రిప్షన్, దృష్టిమాంద్య ఉపకరణాలు, మరియు వాటి ఉపయోగిత సామర్థ్యాలను పెంచడానికి చికిత్సలు అందించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. ఆప్టోమెట్రిస్ట్, పునరావాస నిపుణుడు, దృష్టి చికిత్సకుడు, ఫిజియోథెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్, ప్రత్యేక విద్యా అధ్యాపకులవంటి బహుళవిభాగ బృందం వైద్య అంచనా మరియు నిర్వహణలో భాగంగా ఉంటుంది. ఎల్విపిఇఐ ఇన్స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ చేపట్టిన కార్యక్రమాలలో ఈ ప్రాజెక్ట్ భాగంగా ఉంటుంది.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపక-అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు ప్రకారం,"పునరుద్ధరించలేని అంధత్వం మరియు దృష్టి మాంద్యం ఉన్నవారికి దృష్టి పునరావాస సేవలను అందించడం మా సమగ్ర నేత్ర సంరక్షణలో ఒక అంతర్గత భాగం. మా సంస్థ ప్రారంభించినప్పటినుంచీ మా వివిధ పునరావాస కార్యక్రమాలద్వారా మేము 1,75,000 మంది దృష్టి మాంద్యం మరియు అంధత్వమున్న వ్యక్తుల జీవితాలను స్పృశించాము. అందులో 41,482 పిల్లలు. ఈ సహకార కార్యక్రమంద్వారా మేము పిల్లలు, తల్లితండ్రులు మరియు సంరక్షకులపై అధిక ప్రభావాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తాము."

**ఎల్విపిఇఐ జంటనగరాలలో ఆర్వోపీ అంధత్వ నివారణా కార్యక్రమం 20 సంవత్సరాలను పూర్తిచేసుకుంటున్నది. ఈ మైలురాయిని ప్రపంచ ప్రీమెచ్యూరిటీ దినం సందర్భంగా నవంబర్ 17వ తేదీన జరుపుకుంటున్నది.** హైదరాబాద్-సికింద్రాబాద్ జంటనగరాలలో ఎల్విపిఇఐచే మార్గదర్శకమైన ఆర్వోపీ అంధత్వ నివారణా కార్యక్రమం ప్రత్యేకమైనది ఎందుకంటే ఈ ఒక్క నగరంలోనే దృఢమైన విస్తృతమైన కార్యక్రమం ఉన్నది, అది ఇప్పుడు నగరమంతటా అనేక

ఆసుపత్రులు మరియు డాక్టర్లచే నవజాతశిశువుల సంరక్షణా విభాగాలలో చాలామటుకు కవర్ చేస్తున్నది. "ప్రపంచంలో ప్రీమేచ్యూర్ శిశువుల కళ్ళు మరియు దృష్టిని సంరక్షించడానికి క్రమబద్ధమైన ఒక నెల ప్రత్యేక ఆర్వోపీ శిక్షణా కార్యక్రమం ఉన్న ప్రథమ కేంద్రాలలో ఎల్విపిఇఐ ఒకటి. తన హైదరాబాద్ కేంద్రంలో ప్రపంచవ్యాప్తంగా 350 నిపుణులకు శిక్షణనివ్వడమేకాక 20,000కు పైగా శిశువులకు చికిత్సనందించారు. ఈ కార్యక్రమం ప్రస్తుతం కేవలం తృతీయశ్రేణి కేంద్రాలయిన విజయవాడ, విశాఖపట్నం మరియు భుబనేశ్వర్ లలో విజయవంతంగా నడపబడటమేకాక అదిలాబాద్ వంటి చిన్న పట్టణాలకు కూడా విస్తరించబడుతోంది. దేశంలోనే పోస్ట్ ఆపరేటివ్ సంరక్షణకై ప్రత్యేకంగా శిక్షితులైన సిబ్బందితో తమ స్వంత, ప్రత్యేక ప్రీమేచ్యూర్ శిశువుల సంరక్షణా విభాగమున్న మొట్టమొదటి కంటి ఆసుపత్రులలో సంస్థకూడా ఒకటి," అన్నారు **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ రెటీనా ఇన్స్టిట్యూట్ & న్యూబార్న్ ఐ హెల్త్ అలియాన్స్ (నేహ) డైరెక్టర్ మరియు డైరెక్టర్ – క్వాలిటీ డా సుభద్రా జలాలీ**

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1986-87 హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చి ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 18 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 169 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి

హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,

ఫోన్: +91 040 23547254, +91 040 30612371; Mobile: +91 9849171895

ఈమెయిల్:: ysreedevi@lvpei.org